ఈనాడు
తూర్పుగోదావరి
ఆదివారం 8 జులై 2018 20 పేజీలు




వేదికపై ముఖ్యఅతిథి పూర్ణానందం, నాగేశ్వరరావు తదితరులు

## రోబోలతో వినూత్నంగా ఆలోచించండి

భానుగుడి సెంటర్, న్యూస్‌టుడే : జేఎన్టీయూకే సెనేట్ హాలులో సీఎస్సీ-రోబోటిక్స్ ప్రోగ్రామింగ్ ఇన్ మ్యానుఫ్యాక్చరింగ్ ఇండస్ట్రీస్ అనే అంశంపై వారంపాటు జరిగిన శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ కె.పూర్ణానందం మాట్లాడుతూ ఆధునిక యుగంలో ప్రతి విభాగంలో రోబోల సేవలు కీలకంగా మారనున్నాయన్నారు. మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు వీటిపై పరిశోధనలు చేసి రోబోలతో అద్భుతమైన విషయాలు కనుగొనేలా ప్రయత్నించాలన్నారు. యూనివర్సిటీ ఆఫ్ నార్నర్న్ ఐఓవా(యూఎస్ఏ) పి.నాగేశ్వరరావు మాట్లాడుతూ రోబోటిక్స్ మానవుల పనితీరును అనుకరించేలా ఉంటాయని, మూడు ఇంజినీరింగ్ విభాగాలైన మెకానికల్, సీఎస్ఈ, ఈసీఈలు అనుసంధానమై రోబోటిక్స్‌ను నడిపిస్తాయన్నారు. ప్రస్తుతం విదేశాల్లో రోబోలను మిలిటరీ, వ్యాపార రంగంలో, హోటల్స్ కార్యాలయాల్లో ఎక్కువగా వినియోగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఎం.కుమారస్వామి, టెక్విప్ కోఆర్డినేటర్ ఎం.హెచ్.ఎం. కృష్ణప్రసాద్, డి.లింగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.